# PRADHAN MANTRI JEEVAN JYOTI BIMA YOJANA – CLAIM FORM

(to be completed by the Claimant & Bank)

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన- క్లెయిమ్ ఫారం

(క్లెయిమ్‌దారు మరియు బ్యాంకు దీన్ని పూర్తిచేయాలి)

1. స్కీమ్ పేరు: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన
2. పాలసీ నం. :
3. బ్యాంకు పూర్తి పేరు మరియు చిరునామా:
4. చనిపోయిన సభ్యుని పేరు:
5. చనిపోయిన సభ్యుని పొదుపు బ్యాంకు ఖాతా నం.:
6. చనిపోయిన వ్యక్తి ఆధార్ నం. (లభిస్తే):
7. సభ్యుడు స్కీమ్‌లో చేరిన తేదీ:
8. సభ్యుడు చనిపోయిన తేదీ:
9. మరణానికి గల కారణం:
10. నామినీ* పేరు:
11. నామినీకి గల సంబంధం:
12. నామినీ చిరునామా:
13. నామినీ మొబైల్ నం.:
14. ఆధార్ నంబరు, లభిస్తే:
15. నామినీ యొక్క పొదుపు బ్యాంకు ఖాతా వివరాలు:

ఐఎఫ్ఎస్‌సి కోడ్: పొదుపు బ్యాంకు ఖాతా నంబరు:

---

పై ప్రశ్నలన్నిటికీ సమాధానాలు ప్రతి అంశంలోనూ నిజమని మరియు పై చనిపోయిన సభ్యుని కోసం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద దాఖలు చేసిన ఏకైక క్లెయిమ్ ఇదేనని మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము. సభ్యుడు చనిపోయినట్లుగా ధృవీకరిస్తూ సంపూర్ణంగా నింపిన డిశ్చార్జి ఫారంతో పాటు **మరణ ధృవీకరణ పత్రాన్ని** మేము జతచేస్తున్నాము.

*ఒకవేళ నామినీ మైనర్ అయితే, సంరక్షకుడు/నియుక్తుడు క్లెయిమ్ ఫారం నింపవచ్చు.

____________________________

(నామినీ*/క్లెయిమ్‌దారుని సంతకం)

పై సభ్యుడు పిఎంజెబిపై స్కీమ్ కింద కవర్ చేయబడ్డారని మరియు అతను మరణించిన తేదీకి ముందు రెన్యువల్ తేదీన అతని బ్యాంకు అకౌంట్ నుంచి ప్రీమియం డెబిట్ చేయబడి __________________________ (బీమా కంపెనీ పేరు)కి రెమిట్ చేయబడిందని మేము ఇందుమూలంగా ధృవీకరిస్తున్నాము. మా రికార్డుల ప్రకారం, సదరు స్కీమ్ కోసం శ్రీ/శ్రీమతి ________________________________________________ పై ఇన్‌ష్యూర్డ్ సభ్యుని యొక్క నామినీ అని కూడా మేము ధృవీకరిస్తున్నాము.

స్థలం ________________

తేదీ: ________________

(బ్యాంకు యొక్క అధీకృత అధికారి సంతకం)

జతచేసినవి: మరణ ధృవీకరణ పత్రం మరియు డిశ్చార్జి ఫారం

సీలు

## పిఎంజెజెబివై స్కీమ్ కింద చెల్లింపు కోసం డిశ్చార్జి రసీదు

పాలసీ నం.:
బ్యాంకు పేరు:

పొదుపు బ్యాంకు ఖాతా నంబరు ____________________ కింద ఈ స్కీమ్‌లో కవర్ చేయబడిన శ్రీ/శ్రీమతి ________________________________ జీవితంపై పాలసీ కింద మా క్లెయిమ్/లను డిశ్చార్జి చేస్తూ మరియు పూర్తి సంతృప్తి మేరకు మొత్తం ₹ 2,00,000 (రెండు లక్షల రూపాయలు మాత్రమే) ____________________ (బీమా కంపెనీ పేరు) నుంచి అందాయని నేను/మేము ____________________, ఇందుమూలంగా ధృవీకరిస్తున్నాము.

తేదీ ____________________ ఈ ____________________ రోజు ____________________ 20

సాక్షి: ________________________________
________________________________

రెవిన్యూ స్టాంపు

____________________
(నామినీ*/క్లెయిమ్‌దారుని సంతకం)

---

నామినీ/నియుక్తుని వివరాలు (ఒకవేళ నామినీ మైనర్ అయితే):

పేరు: ____________________
మొబైల్ నం.: ____________________ ఈ–మెయిల్ ఐడి:
ఆధార్ నంబరు (లభిస్తే): ____________________
బ్యాంకు ఖాతా నం.: ____________________
బ్యాంకు పేరు: ____________________ బ్రాంచి: ____________________
చిరునామా:____________________________________________
________________________________________________

ఐఎఫ్ఎస్‌సి కోడ్: ____________________

[క్యాన్సిల్‌డ్ చెక్కు కాపీని జతచేయాలి (లభిస్తే)]

* ఒకవేళ నామినీ కనుక మైనర్ అయితే, సంరక్షకుడు/నియుక్తుడు ఈ ఫారం నింపవచ్చు.

____________________
(నామినీ*/క్లెయిమ్‌దారుని సంతకం)

## పిఎంజెజెబివై క్రింద క్లెయిమ్ పరిష్కార ప్రక్రియ

ఒకవేళ సభ్యుడు చనిపోతే ₹ 2,00,000/- క్లెయిమ్ సొమ్ము అతని/ఆమె నామినీ(ల)కి చెల్లించబడుతుంది. సభ్యునికి అతని/ఆమె వయస్సు 18 సంవత్సరాలు (పూర్తయివుండాలి) నుంచి వార్షిక రెన్యువల్ తేదీ నాటికి 55 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు (సమీప పుట్టిన తేదీకి) రిస్కు కవర్ అందించబడుతుంది, అంటే 55 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు (సమీప పుట్టిన తేదీకి) లేదా బ్యాంకులో ఖాతా మూసివేసినప్పుడు లేదా బీమాను అమలులో ఉంచేందుకు తగినంత బ్యాలెన్స్ లేనప్పుడు అర్హత కోల్పోతుంది.

సంబంధిత బీమా కంపెనీ యొక్క నియుక్త కార్యాలయం ₹ 2,00,000/- డెత్ క్లెయిమ్ బెనిఫిట్‌ని పరిష్కరిస్తుంది. ప్రక్రియ ఈ కింది విధంగా ఉంటుంది:

### నామినీ తీసుకోవలసిన చర్యలు:

1. సభ్యునికి 'పొదుపు బ్యాంకు ఖాతా' ఉండి పిఎంజెజెబివై కింద అతను/ఆమె కవర్ చేయబడిన బ్యాంకును, సభ్యుని యొక్క మరణ ధృవీకరణ పత్రంతో పాటు నామినీ సంప్రదించాలి.
2. బ్యాంకు లేదా నిర్ణీత వెబ్‌సైట్‌ల నుంచి లేదా ఎదైన బీమా కంపెనీ బ్రాంచిలు, ఆసుపత్రులు, పిహెచ్‌సిలు, బిసిలు, బీమా ఏజెంట్‌లు మొదలైనటువంటి ఏవైనా ఇతర మార్గాల నుంచి క్లెయిమ్ ఫారం, డిశ్చార్జి రసీదు నామినీ తీసుకోవాలి. ఇలాంటి అన్ని చోట్ల ఫారాలు విస్తృతంగా లభించేలా సంబంధిత బీమా కంపెనీలు ఏర్పాట్లు చేస్తాయి. ఫారం కోరిన ఏ వ్యక్తికి కూడా దాన్ని నిరాకరించడం జరగదు.
3. సంపూర్ణంగా నింపిన క్లెయిమ్ ఫారం, డిశ్చార్జి రసీదు, మరణ ధృవీకరణ పత్రాన్ని నామినీ బ్యాంకు ఖాతా (లభిస్తే) యొక్క క్యాన్సిల్‌డ్ చెక్కు ఫోటో కాపీ లేదా బ్యాంకు ఖాతా వివరాలతో పాటు సభ్యునికి 'పొదుపు బ్యాంకు ఖాతా' ఉండి, పిఎంజెజెబివై కింద అతను/ఆమె కవర్ చేయబడిన బ్యాంకుకు నామినీ సమర్పించాలి.

### బ్యాంకు తీసుకోవలసిన చర్యలు

1. సభ్యుని మరణ వర్తమానం అందిన మీదట, అతను చనిపోయే నాటికి అతనికి కవరేజి అమలులో ఉందా అనే విషయం బ్యాంకు చెక్‌చేయాలి. అంటే వార్షిక రెన్యువల్ తేదీన, అంటే 1 జూన్ నాటికి, సదరు కవరేజి కోసం ప్రీమియం, సభ్యుడి మరణించిన తేదీకి ముందు మినహాయించబడిందా మరియు సంబంధిత బీమా కంపెనీకి రెమిట్ చేయబడిందా అనే విషయం చెక్‌చేయాలి.
2. తమ వద్ద అందుబాటులో ఉన్న రికార్డుల నుంచి క్లెయిమ్ ఫారం మరియు నామినీ వివరాలను బ్యాంకు నిర్ధారణ చేసుకొని క్లెయిమ్ ఫారంలోని సంబంధిత కాలమ్‌లను నింపాలి.
3. బ్యాంకు ఈ క్రింది డాక్యుమెంటులను సంబంధిత బీమా కంపెనీ యొక్క నిర్ణీత కార్యాలయానికి సమర్పించాలి:
   ఎ. సంపూర్ణంగా నింపిన క్లెయిమ్ ఫారం
   బి. మరణ ధృవీకరణ పత్రం
   సి. డిశ్చార్జి రసీదు
   డి. నామినీ యొక్క క్యాన్సిల్‌డ్ చెక్కు ఫోటో కాపీ (లభిస్తే)
4. సంపూర్ణంగా నింపిన క్లెయిమ్ ఫారాన్ని బీమా కంపెనీకి పంపడానికి బ్యాంకుకు గల గరిష్ఠ కాల పరిమితి తనకు క్లెయిమ్ ఫారం అందినప్పటి నుంచి ముప్పై రోజులు.

## బీమా కంపెనీలో నిర్ణీత కార్యాలయంలో తీసుకోవలసిన చర్యలు:

1. క్లెయిమ్ ఫారం అన్ని అంశాల్లోనూ సంపూర్ణంగా ఉందా మరియు సంబంధిత డాక్యుమెంట్లు అన్నిటినీ జతచేశారా అనే విషయం నిర్ధారించుకోవాలి. ఒకవేళ అలా లేకపోతే, ఈ విషయం సంబంధిత బ్యాంకు దృష్టికి తీసుకెళ్ళాలి.
2. క్లెయిమ్‌ని కనుక స్వీకరిస్తే, సభ్యుని కవరేజి అమలులో ఉందా మరియు మరొక ఖాతా దేని ద్వారా కూడా డెత్ క్లెయిమ్ అమలుచేయబడలేదు అనే విషయం ఇన్సూరర్ యొక్క నిర్ణీత కార్యాలయం చెక్ చేయాలి. ఒకవేళ ఏదైనా క్లెయిమ్ పరిష్కరించబడితే, ఈ విషయం నామినీకి తెలియజేసి, ఒక కాపీని బ్యాంకుకు పంపాలి.
3. కవరేజి అమలులో ఉండి సదరు సభ్యునికి క్లెయిమ్ పరిష్కరించబడకపోతే, డబ్బు నామినీ బ్యాంకు ఖాతాకు విడుదల చేసి నామినీకి కమ్యూనికేషన్ పంపి, ఒక కాపీని బ్యాంకుకు పంపాలి.
4. క్లెయిమ్‌ని ఆమోదించి డబ్బు విడుదల చేయడానికి బీమా కంపెనీకి గల గరిష్ఠ కాల పరిమితి, బ్యాంకు నుంచి క్లెయిమ్ అందినప్పటి నుంచి ముప్పై రోజులు ఉంటుంది.

క్లెయిమ్‌దారు ఇన్సూరర్ యొక్క ఏదైనా కార్యాలయానికి క్లెయిమ్ ఫారంని సమర్పించినప్పుడు, సంబంధిత బ్యాంకు నుంచి అవసరమైన నిర్ధారణ పొందేందుకు, చనిపోయిన ఖాతాదారుని యొక్క బ్యాంకుకు దానిని వెంటనే ఇన్సూరర్ కార్యాలయం పంపుతుంది. సంబంధిత బ్యాంకు బ్రాంచి ఈ క్లెయిమ్ ఫారాన్ని, క్లెయిమ్ ప్రాసెసింగ్ కోసం బీమా కంపెనీ యొక్క నిర్ణీత కార్యాలయానికి పంపుతుంది.